క్లుప్తంగా

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

రామాయంపేట(మెదక్): మండలంలోని ఝాన్సిలింగాపూర్ శివారులో రైలు పట్టాల వద్ద ఒక గదిలో కుళ్లిపోయిన స్థితిలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని శనివారం రైల్వే పోలీసులు కనుగొన్నారు. రైల్వే ఎస్ఐ తావూనాయక్ కథనం మేరకు.. సుమారు 30 ఏళ్ల వయస్సుగల వ్యక్తి మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలోపాత గేటువద్ద ఉన్న గదిలో కనుగొన్నామని తెలిపారు. మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం చేయించామని పేర్కొన్నారు. సదరు వ్యక్తి ఆచూకీకోసం తమను సంప్రదించాలని ఎస్ఐ సూచించారు.

శ్మశానవాటికకు దారి తొలగింపుతో నిరసన



తొలగించిన దారి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తండావాసులు

శివ్వంపేట(నర్సాపూర్): శ్మశానవాటికకు వెళ్లే దారిని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని తండావాసులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బోజ్యా తండాకు సంబంధించి నిర్మించిన శ్మశానవాటికకు వెళ్లే దారిని ఓ రైతు జేసీబీతో తొలగించాడని తండావాసులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. శ్మశానవాటికకు వెళ్లేందుకు నక్ష ప్రకారం ఉన్న మట్టిదారిని కొంతమేర తొలగించిన వ్యక్తిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తండా వాసులు రాజు, రమేశ్, పాండు, రవీందర్, బాల్‌సింగ్ తెలిపారు.

మోదీతోనే దేశం పదిలం



జీడిపల్లిలోని గొల్లగడ్డలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): మోదీతోనే దేశం పదిలమని బీజేపీ మండలాధ్యక్షుడు నరేందర్ చారి అన్నారు. శనివారం మండలంలోని కాళ్లకల్ గ్రామంలో గ్రామ కమిటీతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోనాయపల్లి(పీటి)లో జిల్లా నాయకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, మనోహరాబాద్‌లో మెదక్ యువమోర్చా కార్యదర్శి అజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ అయిలయ్య ఆధ్వర్యంలో, జీడిపల్లిలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీగా రఘునందర్‌రావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చాకరిమెట్లలో పూజలు



ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

శివ్వంపేట(నర్సాపూర్): చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తజన సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్యనారాయణస్వామి మండపంలో సామూహిక వ్రతాలు ఆచరించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకులు దేవాదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు



సంగాయిపేట పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ లక్ష్మీనర్సింలు

కొల్చారం(నర్సాపూర్): ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు కోసం అధికారులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం ఎంపీడీఓ లక్ష్మీనర్సింలు ఆధ్వర్యంలో 25వ సెక్టార్‌లోని 6 గ్రామ పంచాయతీల పరిధిలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించి, అవసరమైన సౌకర్యాల ఏర్పాటును వెంటనే చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు స్వాతి ప్రియ, ప్రియాంక ఉన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్



పాపన్నపేట(మెదక్): ఏడుపాయల దుర్గమ్మకు పూజలు చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

కౌడిపల్లి(నర్సాపూర్): దేశం అభివృద్ధి కోసం బీజేపీ కమలం పువ్వుగుర్తుకు ఓటువేసి ఎంపీగా రఘునందన్‌రావ్‌ను గెలిపించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. శనివారం వెల్మకన్నలో ఉపాధిహామీ పనుల వద్ద ఎన్నికల ప్రచారం చేశారు. బీజేపీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాకేశ్, అశోక్, రాజు, బాలింగం తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల దుర్గమ్మకు పూజలు

పాపన్నపేట(మెదక్): మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు విజయం కోసం పాపన్నపేట మండల బీజేపీ కార్యకర్తలు శనివారం ఏడుపాయల దుర్గమ్మకు పూజలు చేశారు. కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి రావాలని, నరేంద్రమోదీ మూడోసారి ప్రధాని కావాలని మొక్కుకున్నట్లు మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంతోష చారి, మండల నాయకులు సత్యనారాయణ, దుర్గా ప్రసాద్, లక్ష్మణ్, ప్రకాష్ నాయక్, భాగేష్, ఇమానియల్, అంజయ్య, సంజీవులు, ఆంజనేయులు, చక్రపాణి, మల్లేశం, ఏసు, దుర్గయ్య పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తల బైక్ ర్యాలీ

రామాయంపేట(మెదక్): మెదక్ ఎంపీగా రఘునందన్‌రావును గెలిపించాలని పిలుపునిస్తూ శనివారం బీజేపీ కార్యకర్తలు రామాయంపేటలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పట్టణంలో ర్యాలీ నిర్వహించి రఘునందన్‌రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ రామాయంపేట పట్టణాధ్యక్షుడు భానుచందర్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ కొనసాగింది. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పార్టీ జిల్లా నాయకులు శంకర్‌గౌడ్, రమేశ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేఖర్, పట్టణ కార్యదర్శి అవినాశ్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలో ఉపాధిహామీ పనుల వద్ద ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



రామాయంపేటలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ కార్యకర్తలు

చిన్నశంకరంపేట మండల కేంద్రంలో..

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాజు, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల నాయకులు పెంటాగౌడ్, దశరథం, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

మద్యం పట్టివేత

చేగుంట(తూప్రాన్): అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్నట్లు ఎస్ఐ బాలరాజు అన్నారు. మండలంలోని కసాన్‌పల్లి గ్రామంలో సంజీవరెడ్డి అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న నాలుగు కాటన్‌ల మద్యంను ఎన్నికల టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. పట్టుకున్న మద్యాన్ని సిబ్బంది పోలీసులకు అప్పగించగా, ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించండి

మెదక్‌జోన్: మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు చీకోటి ప్రవీణ్ అన్నారు. శనివారం పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్‌చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు ప్రసాద్, ఆకుల విజయ, సుభాష్‌చంద్రబోస్, పంజా విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు నమ్మడం లేదు



పెద్దశంకరంపేట(మెదక్): మల్కాపూర్‌లో మాట్లాడుతున్న భూపాల్‌రెడ్డి



మనోహరాబాద్(తూప్రాన్): లింగారెడ్డిపేట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): బీజేపీ, కాంగ్రెస్ మాయ మాటలు ప్రజలు నమ్మడం లేదని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలం మల్కాపూర్, జూకల్, వీరోజిపల్లి, కమలాపూర్ తదితర గ్రామాలలో జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసం చేస్తుందని, వాటికి ఓటుతో బుద్ధిచెప్పాలన్నారు. వరి ధాన్యానికి బోనస్ లేదని, సింగూరు, నల్లవాగులో నీరున్నా సాగు, తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, వైస్‌ఎంపీపీ లక్ష్మీరమేష్, ఎంపీటీసీ దత్తు, నాయకులు సురేష్‌గౌడ్, మాణిక్‌రెడ్డి, లింగయ్య, పండరి, రవి ఉన్నారు.

జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు ఉదయం నుంచే జోరుగా ప్రచారాలు చేస్తున్నారు. ఉపాధి పనుల వద్దే ప్రచారాలు చేశారు. పలు గ్రామాలలో నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆశోక్‌రెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి

కౌడిపల్లి(నర్సాపూర్): కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ అల్మయపేట ఎల్లం తెలిపారు. మండలంలోని నాగ్సాన్‌పల్లిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరహరి, లక్ష్మయ్య, రాజయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు పలు గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.



జగ్గంపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్‌వైపే ప్రజల మొగ్గు

మనోహరాబాద్(తూప్రాన్): కేసీఆర్ వైపే ప్రజల మొగ్గు చూపుతున్నారని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మడం లేదని మనోహరాబాద్ ఎంపీపీ నవనీత అన్నారు. మండలంలోని కాళ్లకల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లింగారెడ్డిపేట్‌లో నాయకులు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.

వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి

కొల్చారం(నర్సాపూర్): బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్ ఓటర్లను కోరారు. రంగంపేటలో వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. గ్రామ,పట్టణ అధ్యక్షుడు దుర్గేష్, ఎంపీటీసీ మాధవి రాజాగౌడ్, పాల్గొన్నారు. సంగాయిపేటలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ప్రచారంలో పాల్గొనగా, కోనాపూర్‌లో పార్టీ మండల యువజన అధ్యక్షుడు సంతోష్ రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లేశం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వకనే ఓడిపోయింది

మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయకపోవడంతో ప్రజలు ఓడించారని మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వెల్మకన్నలో ఉపాధిహామీ కూలీల వద్ద కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ ఉపసర్పంచ్‌లు లక్ష్మణ్, రాములు, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సతీష్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, బాగయ్య, కృష్ణ, శివాంజనేయులు, నర్సింహరెడ్డి, దుర్గాగౌడ్, మగ్బుల్, శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.



వెల్మకన్నలో ప్రచారం చేస్తున్న మదన్‌రెడ్డి

తూకం వేయడం లేదని రైతుల ఆందోళన



కాగజ్ మద్దూర్ కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు



కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన ధాన్యం కుప్పలు

నర్సాపూర్ రూరల్: లారీలు రాక ధాన్యం తూకం వేయడం లేదని మండలంలోని కాగజ్ మద్దూర్ రైతులు శనివారం కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో సుమారు 20 లారీలకు పైగా ధాన్యం పేరుకుపోయిందన్నారు. ఐదు రోజులుగా వాతావరణంలో మార్పులు వచ్చి వర్షాలు కురవడంతో ధాన్యం మొలకలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి లారీలు పంపించాలని వారు కోరుతున్నారు. ఆందోళనలో రైతులు దశరథ, శ్రీకాంత్, రాజు, రామస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలోని పోలింగ్ కేంద్రాన్ని మహిళా, శిశుసంక్షేమ శాఖ నర్సాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ హేమభార్గవి శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలోని వసతులు, ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మట్లాడుతూ.. కౌడిపల్లిలో మాడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఓటర్లు పండగ వాతావరణంలో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, ఫ్యాన్లు, లైట్లు, టాయిలెట్స్‌తో పాటు దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా ర్యాంప్, వీల్ చైర్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఓటర్లకు సమస్య లేకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో శివ్వంపేట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, అంగన్వాడీ టీచర్లు సుమిత్ర, నిర్మల, కారోబార్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీడీపీఓ

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

చేగుంట(తూప్రాన్): విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మాసాయిపేట మండలం నడిమి తండాలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు.. మాలోత్ రమేశ్(34) నివాస రేకుల షెడ్ వెనుకాల ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు వచ్చి షెడ్‌లోని ఫ్యాన్ కాలిపోయింది. ఏం జరిగిందో తెలుసుకునేందుకు రమేశ్ షెడ్డు డోర్‌ను తెరవగానే విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అతడిని కాపాడాలని పట్టుకున్న భార్య అమృతకు సైతం గాయాలు అయ్యాయి. రమేశ్‌ను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. మృతుడి భార్య అమృత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లితో పాటు వివిధ గ్రామాల్లో పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేశారు. ఎస్ఐ రంజిత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు 765డి జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కౌడిపల్లిలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ, పోలీసులు

గుండెపోటుతో బస్సులో వ్యక్తి మృతి

పెద్దశంకరంపేట(మెదక్): గుండెపోటుతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కోళాపల్లి వద్ద శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నారాయణఖేడ్ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న నాగధర్‌కు చెందిన వడ్ల అంజయ్యకు గుండెపోటుకు గురై కూర్చున్న బస్సులోనే మృతి చెందాడు. దీంతో డ్రైవర్ వారి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.



వడ్ల అంజయ్య

అభివృద్ధిని చూసే కాంగ్రెస్‌లో చేరికలు

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): అభివృద్ధిని చూసే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. శనివారం పెద్దశంకరంపేటకు చెందిన మైనార్టీ నాయకులు, ఎస్‌వైసీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండీ.సాబెర్‌హుస్సేన్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధు, సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, విగ్రాం శ్రీనివాస్‌గౌడ్, ఆర్ఎస్.సంతోష్, నారాగౌడ్, సత్యనారాయణ, గంగారెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, విఠల్‌రెడ్డి, భానుగౌడ్, పార్టీలో చేరిన వారిలో అహ్మద్‌హుస్సేన్, జియా, షాకీర్, నిస్సార్, కజీమ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మైనార్టీలు

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా మండల కేంద్రం మాసాయిపేటలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నీలం మధును గెలిపించాలని కోరారు. ప్రచారంలో నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సిద్ధిరాములుగౌడ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, నర్సింలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తరపున పార్టీ శ్రేణులు మెదక్ పట్టణంలోని గోల్కొండ వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ సెక్రెటరీ ప్రవీణ్‌కుమార్, వార్డు ఇన్‌చార్జి ప్రభాకర్, రాంచందర్, శ్యామ్, ప్రభాకర్, జానకి రాములు, కిషన్, రవి, సురేశ్, ఎల్లం పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో..

నర్సాపూర్ రూరల్: జాతీయ ఉపాధిహామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చి అనేకమంది నిరుపేదకులకు ఉపాధి కల్పించిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ పార్టీ అన్నారు. శనివారం మండలంలోని రెడ్డిపల్లితో పాటు పలు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ భరత్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్, మాణిక్యం గౌడ్, యాదగిరి, నవీన్, పుండరీకం, లక్ష్మీనారాయణ, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పాపన్నపేట(మెదక్): మల్లంపేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ చందన

పాపన్నపేట(మెదక్): చేతి గుర్తుకు ఓటేసి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని ఎంపీపీ చందన కోరారు. ఆమె మల్లంపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

చిలప్‌చెడ్(నర్సాపూర్): కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ వినోదరెడ్డి అన్నారు. ఆమె నాయకులతో కలిసి నీలం మధుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

కొల్చారం(నర్సాపూర్): మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకురాలు సుహాసినిరెడ్డి కోరారు. మండల వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం చేశారు.

సురేష్ షెట్కార్‌ను గెలిపించాలి

పెద్దశంకరంపేట(మెదక్): జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్‌షెట్కార్‌ను గెలిపించాలని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, విగ్రాం శ్రీనివాస్‌గౌడ్, నారాగౌడ్, రాజేందర్‌గౌడ్, గంగారెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, సుభాష్‌గౌడ్, యాదుల్, శంకరయ్య తదితరులున్నారు.



నర్సాపూర్ రూరల్: రెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఆంజనేయులు గౌడ్

రేగోడ్(మెదక్): కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పోలీస్ కృష్ణ అన్నారు. పటాన్‌చెరులో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రి దామోదరతో కలిసినట్లు చెప్పారు.

మనోహరాబాద్(తూప్రాన్): కాంగ్రెస్‌తోనే సామాన్యులకు సంక్షేమ ఫలాలు సాధ్యమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరారు.

టేక్మాల్(మెదక్): బర్దిపూర్‌లో..

టేక్మాల్(మెదక్): జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని మండలంలోని బర్దిపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు నవీన్, శ్రీకాంత్, ఆగం, స్టాలిన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి



వెల్దుర్తి(తూప్రాన్): అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. శనివారం మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా మండల కేంద్రం వెల్దుర్తిలోని వారంతపు సంతలో ఆమె ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణాగౌడ్, శాకారం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

◆ పోలీసుల కవాతు

చిన్నశంకరంపేట(మెదక్): పార్లమెంట్ ఎన్నికల బందోబస్తుకు వచ్చిన పోలీసులు చిన్నశంకరంపేట మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు వివరించారు. 144 అమలులో ఉన్నందున గుంపులుగా తిరగొద్దని సూచించారు.



◆ ఎంపీగా నీలం మధును గెలిపించాలి



నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తిరిగి నీలం మధును గెలిపించాలని కోరారు. సాయంత్రం 5 గంటల వరకు ప్రచారం నిర్వహించి, అనంతరం ప్రచారం ముగించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మారుతి, తాజా మాజీ ఉప సర్పంచ్ కోమ్మట బాబు, మహేష్, వెంకటేశ్ గౌడ్ ఉన్నారు.